క్లుప్తంగా

బాలికలపై అత్యాచారాలను అరికట్టాలి

సుభాష్‌నగర్: జిల్లాలో ఇటీవల కాలంలో బాలికలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని, వెంటనే అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిత, సుజాత డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు కలెక్టరేట్‌లో ఏఓ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఇటీవల కాలంలో ఆరుగురు బాలికలపై అత్యాచారాలు జరిగినా.. పోలీస్‌శాఖలో చలనం లేకుండా పోయిందన్నారు. నిందితులపై పోక్సో చట్టాన్ని మరింత బలోపేతం చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. బాలికల అత్యాచారాల విషయంలో పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించాలని డిమాండ్‌చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గొల్లగుట్టలోని ప్రభుత్వ గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో గురువారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'సీజనల్ వ్యాధులపై అవగాహన' సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే దోమల నియంత్రణ జరుగుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సైదా నజీబ్, అధ్యాపకులు భార్గవి, సుస్మిత, విజయలక్ష్మి, నర్సులు మిలిందా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోపాల్: మండలంలోనిల కులాస్‌పూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సంఘ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రొడ్డ ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో ప్రధాని మోదీ కృషి ఉందన్నారు. ఎస్సీల్లోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సాధించిపెట్టిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. నాయకులు సాయిలు, నర్సయ్య, గంగాధర్, సాయిలు, విజయ్ బాబు, రాజు, ముత్తెన్న, రవీందర్, పెద్ద సాయిలు, రవి, రాము, సురేష్ పాల్గొన్నారు.

వినేశ్ ఫొగట్ చిత్రపటానికి..



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం రెజ్లర్ వినేష్ ఫొగట్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కో–కన్వీనర్ సయ్యద్ కైసర్ మాట్లాడుతూ.. వినేష్ ఫొగట్ పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటినా, అనుకోని పరిస్థితుల్లో అనర్హత వేటుపడిందన్నారు. దీనిపై రెజ్లింగ్ విభాగం పునరాలోచించాలన్నారు. పారిస్ స్పోర్ట్స్ కోర్టు తీర్పు ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు కేశ మహేష్, నరేంధర్‌సింగ్,అవిన్, శుభమ్ ఉన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని, శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని తహసీల్దార్ రామేశ్వర్ సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. సీడీపీవో నందిని మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు జకీరా బేగం, స్వరూప, సీహెచ్ఓ భూలక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు జరిగేదెప్పుడో?

- మున్సిపల్‌లో రెండేళ్ల సర్వీసు పూర్తయితే ప్రమోషన్లకు అర్హత
- ఐదేళ్లు గడుస్తున్నా ఉద్యోగులకు నిరాశే
- నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు



నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఉద్యోగులు పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులు చూడాల్సి వస్తోంది. నిబంధనల ప్రకారం అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా, సంబంధిత ఎస్టాబిలేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ నగర మున్సిపాలిటీలో ఇంజినీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ఎస్టాబిలేషన్ నాలుగు ప్రధాన సెక్షన్‌లు ఉన్నాయి. ఆయా సెక్షన్‌లల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సీనియారిటీ బట్టి ఎస్టాబిలేషన్ సెక్షన్ ద్వారానే రెగ్యులర్ ఉద్యోగులకు పదోన్నతులు వస్తాయి. నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల సర్వీసు పూర్తయితే విద్యార్హత బట్టి ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి ఏడాది ఆయా సెక్షన్‌లలో ఖాళీలను సేకరించి, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ఎస్టాబిలేషన్ సెక్షన్ అధికారులు కీలకంగా వ్యవహరించాలి. కానీ సంబంధిత అధికారులు ఇదిగో.. అదిగో అంటు కాలం వెళ్లదీస్తున్నారు.

20కి పైగా ఖాళీలు...

మున్సిపల్‌లో ఇన్‌చార్జి పాలనకు తెరపడి ఏడాది గడిచింది. కమిషనర్ వచ్చిరాగానే శానిటేషన్‌పై ప్రత్యేకంగా నిఘా పెట్టి గాడిలో పెట్టే ప్రయత్నం చేశారు. ఇటీవల ఇంజనీరింగ్‌సెక్షన్ మీద సైతం దృష్టి సారించారు. ఉద్యోగులకు అవసరమైన పదోన్నతులు న్యాయమైన డిమాండ్ అని అందరికి తెలిసిందే. అయినా ఎస్టాబిలేషన్ సెక్షన్‌పై ఉన్నతాధికారులు ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉద్యోగులకు పదోన్నతులు లేకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. అటెండర్ నుంచి బిల్ కలెక్టర్, బిల్ కలెక్టర్ నుంచి జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ఇలా పదోన్నతులు కల్పించాలి. ప్రస్తుతం ఆయా సెక్షన్‌లల్లో సుమారు 20కిపైగా ఖాళీలు ఉన్నాయి. కానీ ఎస్టాబిలేషన్‌లో కొంతమంది అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరించడం వల్ల ఉద్యోగులకు పదోన్నతులు రావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడానికి సైతం ఉద్యోగులు భయపడుతున్నారు. ఇప్పటికైనా కమిషనర్ కాస్త దృష్టిసారిస్తే ఉద్యోగులకు పదోన్నతులు వస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ రవీందర్

ధర్పల్లి: వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ నిజామాబాద్ ఎస్ఈ రవీందర్ అన్నారు. మండలంలోని దమ్మన్నపేట్ సబ్ స్టేషన్‌లో రూ.1కోటి 20లక్షల వ్యయంతో 5.0 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ధర్పల్లి మండలంలో లోవోల్టేజ్ సమస్య ఉండడంతో దానిని నివారించడానికే 5.0 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు తమ సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సబ్ స్టేషన్‌లోని లాగ్ పుస్తకాల్లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ లైన్‌లో నష్టాలు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఈ ఉత్తమ్ జాడే, ఏడీఈ శ్రీనివాస్, ఎస్‌డీఈఎస్పీఎం నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో పోస్టుల భర్తీ

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఎయిడ్స్ కంట్రోల్ విభాగంలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులను గురువారం జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ భర్తీ చేశారు. గత ఎన్నికలకు ముందు ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించారు. గురువారం పరీక్ష నిర్వహించి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసి నియామకాలను భర్తీ చేశారు. ఇందులో రెండు స్టాఫ్‌నర్సు, ఒక కౌన్సెలర్, ఒక ఫార్మసిస్ట్ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేశారు.

మాకు న్యాయం చేయండి



నిజామాబాద్‌రూరల్: మండలంలోని గుండారం సొసైటీ పరిధిలో ఉన్న 68 మంది రైతులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల రుణమాఫీ పొందలేదు. ఈనేపథ్యంలో బాధిత రైతులు గురువారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి, ఎమ్మెల్యే భూపతిరెడ్డికి తమ గోడును వినిపించి, న్యాయం చేయాలని కోరారు. 2003 అక్టోబర్‌లో 68 మంది రుణాలు తీసుకోగా అట్టి రుణాలను గుండారం సొసైటీ అధికారులు డిసెంబర్ 12న తీసుకున్నట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కటాఫ్‌డేట్ 9.12.2023 ప్రకటించడంతో రైతులకు రుణవిముక్తి కాలేదు. వారు సిబ్బందిని నిలదీయగా ధాన్యం కొనుగోళ్ల నేపథ్యంలో ఆన్‌లైన్ ప్రక్రియ ఆలస్యమైందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని సొసైటీ చైర్మన్ శ్రీధర్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక





కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

ధర్పల్లి: ధర్పల్లి సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం చిన్నారెడ్డితోపాటు ఇద్దరు డైరెక్టర్లకు పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు, సీఎం రేవంత్‌రెడ్డి పాలనకు ఆకర్షతులై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు, నాయకులు చెలిమెల నర్సయ్య, గంగారెడ్డి, రాములు, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీడీసీ సభ్యులు

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నెలకొన్న రోడ్డు సమస్య, ఇతర అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకు వారు వివరించారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని పీఆర్ డీఈని ఎమ్మెల్యే ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు. వీడీసీ సభ్యులు శ్రీనివాస్, బాలయ్య, దత్తాద్రి, పోశెట్టి, ఆంజనేయులు, శ్రీకాంత్, సురేష్, భూమన్న, జాకీర్ హుస్సేన్, గంగాధర్, పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, సంతోష్, కిష్టరెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా మహాగణపతి ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఖిల్లా రఘునాథ(బొడ్డెమ్మచెరువు) దగ్గర గల మహాగణపతి ఆలయం 12వ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. మేయర్ నీతూకిరణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.



కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, ఆలయ చైర్మన్ చిలుముల భూషన్‌చారి, సభ్యులు మురళి, భూపాల్, మహిపాల్, అభిమన్యు, శ్రీనివాస్, శ్రావణ్,రవిచారి, విఠల్, సతీష్, శ్రీనివాస్, అర్చకులు రాజు శర్మ, మహేశ్‌శర్మ, నవీన్ పాల్గొన్నారు.

ఆలయాల ముస్తాబు





నగరంలోని నాగేంద్రుడి ఆలయాన్ని గురువారం విద్యుత్ దీపాలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందంగా ముస్తాబు చేశారు. నేడు నాగుల చవిత పండుగ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే పోచమ్మగల్లీలోని పోచమ్మ ఆలయంలోనూ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

వన సంపదను కాపాడాలి



నిజామాబాద్‌రూరల్: ప్రతిఒక్కరూ వనసంపదను కాపాడాలని ఫారెస్టు రెంజ్ అధికారులు సూచించారు. మండలంలోని మల్కాపూర్ తండాలో గురువారం గ్రామస్తులకు అటవీ సంరక్షణపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సౌత్, నార్త్ రేంజ్ అధికారులు రవిమోహన్, సంజీవ్‌గౌడ్ మాట్లాడుతూ.. అడవిలో చెట్లను నరకవద్దని, అడవిని తల్లిల భావించి సంరక్షించాలని వివరించారు. అక్రమంగా అటవీ సంపదను కొల్లగొడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంత్యక్రియలకు వెళ్లొచ్చేలోపు ఇల్లు గుల్ల

ఖలీల్‌వాడి: నగరంలోని ఆర్యనగర్– సంజీవ్‌నగర్ కాలనీలో ఉంటున్న రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి నారాయణ ఇంట్లో చోరీ జరిగింది. నారాయణ కుటుంబ సభ్యులతో కలిసి తమ బంధువుల ఇంట్లో అంత్రక్రియలకు వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి 3 తులాల బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ చేపట్టారు.

నేటి చిత్రం..



నగర శివారులో దెబ్బతిన్న రహదారి

రోడ్లకు మరమ్మతులు చేపట్టరూ!

నగర శివారులోని విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఆర్మూర్‌కు వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నగరంలో పర్యటిస్తున్న మున్సిపల్ అధికారులు



ఆర్యనగర్‌లో మొక్కలు నాటుతున్న క్లబ్ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. నిజామాబాద్‌నగరంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం గురువారం నాలుగోరోజు నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని 46వ డివిజన్‌లో అసిస్టెంట్ కమిషనర్ శంకర్ ఆధ్వర్యంలో సిబ్బందికి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ మురళిమోహన్, ఆర్ఓ నరేందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నటరాజ్‌గౌడ్, కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, ఆశావర్కర్స్, ఆర్పీలు, జవాన్‌లు ఉన్నారు. ఆర్యనగర్‌లో లయన్ సహారా క్లబ్ ప్రతినిధులుమొక్కలు నాటారు. నరసింహారావు,ధనుంజయరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, ఉదయసూర్యభగవాన్ ఉన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని మోపాల్, తాడెం గ్రామాల్లో పారిశుధ్య పనులు, 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని ఎంపీడీవో రాములు, ఎంపీవో కిరణ్‌కుమార్ పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీవర్ సర్వే చేపట్టారు.

హామీలన్నింటిని అమలు చేయాలి



నగరంలో మాట్లాడుతున్న వనమాల కృష్ణ

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. నగరంలోని ధర్నాచౌక్‌లో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. అనతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. వనమాల కృష్ణ మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేదలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులందరికీ రూ.4000/ పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతాంగ రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇచ్చి పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మిద్దె నరేందర్, పిట్ల రామకృష్ణ, వెంకన్న, దేవారం, రాజేశ్వర్, సారా సురేష్, గంగాధర్, రాజేశ్వర్, సాయగౌడ్, సాయి రెడ్డి, సంధ్యారాణి, మురళీ, సాయిబాబా ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,000	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	66,415		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	30	50
కాకరకాయ	35	50	గోబిపువ్వు	35	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	60	80	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)-10.50, 4.35,7.40,10.40 తుఫాన్(తెలుగు)- 1.50
స్క్రీన్-2	మురారి(తెలుగు)- 10.15 భవనమ్(తెలుగు)-1.35 కల్కి-2898 2డీ(తెలుగు) -4.20 తుఫాన్(తెలుగు)- 7.40 రాయన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	మురారి-12.15,3.40,7.10, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00,7.30 శివంభజే(తెలుగు)-1.00 కల్కి-2898 2డీ(తెలుగు)-3.45 మురారి(తెలుగు)-10.45
స్క్రీన్-2	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 1.00, 7.25,10.40 రాయన్(తెలుగు)- 4.15
స్క్రీన్-3	కేసు నెం.15(తెలుగు)- 11.30 పాగల్ వీఎస్ కాదల్(తెలుగు)-1.55 సింబ(తెలుగు)- 4.25 భవనమ్(తెలుగు)-7.10,10.10
స్క్రీన్ -4	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)-11.40 సంఘర్షణ(తెలుగు)-2.55 ల్యాండ్ మాఫియా(తెలుగు)-5.20 తుఫాన్(తెలుగు)- 10.40
దేవి	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)- 11.15 2.15 -రాయన్ (తెలుగు)-6.15 9.15
నటరాజ్	భవనమ్- 11.00,2.00, 9.00 మురారి(తెలుగు)-6.00
విజయ్	మురారి(తెలుగు)-9.15 కల్కి-2898 2డీ -2.00,6.00,9.00

సంక్షిప్తం

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ అయ్యారు. ఈసందర్భంగా వారిని గురువారం పాఠశాలలో గ్రామపెద్దలు సన్మానించారు. హెచ్ఎం సుశీల్‌కుమార్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాదర్, మాజీ సర్పంచ్ తేలు గణేష్, మాజీ ఎంపీటీసీ బాలగంగాధర్, ఉపాధ్యాయులు నిరంజన్, మద్రిపల్లి శ్రీధరాచార్యులు, మర్కంటి గంగామోహన్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ను కలిసిన సుశ్రీత్‌కుమార్



ఖలీల్‌వాడి: అమెరికాలోని డల్లాస్ లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ని గురువారం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూత్ కోఆపరేటివ్ చైర్మన్ సుశ్రీత్ కుమార్ పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. సుశ్రీత్ కుమార్ పటేల్ కుటుంబ సభ్యులు నగరంలోని అర్సపల్లికి చెందిన వారు. సీఎంతోపాటు ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబును వారు సన్మానించారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి

ఖలీల్‌వాడి: నగరంలో గురువారం పశ్చిమ బెంగాల్ దివంగత సీఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు సీపీఎం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, సేవలను కొనియాడారు. నాయకులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, విగ్నేష్, కటారి రాములు, సాయగౌడ్, రాజు పాల్గొన్నారు.

మంచిప్పలో వైద్యశిబిరం



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో గురువారం ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన, మలేరియా ప్రోగ్రాం అధికారి తుకారాం రాథోడ్, వైద్యులు సామ్రాట్, ప్రత్యూష, సంతోష్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్యులు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. టీఎంవో శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, వీడీసీ ప్రతినిధులు నరేష్‌రెడ్డి, దేవిదాస్, రాజేష్ పాల్గొన్నారు.